# సమాగమం

'టైప్ చేయబోను

అది బోర్డు

శ్యాం ఫైల్‌తో పాటు లోపలికి నడిచాడు

వాకిలి దగ్గరగా టేబిల్ టేబిల్ పక్కంగా క్రొత్త రెమింగ్‌టన్ టైప్‌మిషన్ మిషన్ ఎదురుగా కుర్చీ కుర్చీలో యువతి

యువతి చేయవలసిన పనిలేం నిర్లిప్తంగా కూర్చుని వుంది.

ఆకుపచ్చని సిల్కుచీర ఎర్రని జార్జెట్ రవిక

కోల కోలగా కోలముఖం పచ్చపచ్చగా పల్చని పెదాలు సన్నని కళ్ళు నున్నని చెక్కిళ్ళు నొక్కుల జుట్టు నిడువాలు జడలో జాజిమాల

తెల్లని నుదురు నుదుటిమీద ముంగురులు పాపిట క్రింద కుంకుమ

ఎంత చిన్న గది

గదిలో ఆమే, అతనూ, ఆమె టైపు మిషనూ, అతని ఫైలూ

ఆమె వీణ తీగె కంటే, మల్లెతీవె కంటే సన్నగా ప్రశ్నించింది

'ఏమైనా టైపు చేయాలా?'

శ్యాం, ఆమె పెదవులు సున్నితంగా పొందే కదలికా, ముఖంలో కలిగే చిన్ని చిన్ని సంకోచవ్యాకోచాలూ చూస్తున్నాడు

ఆ మాటలో అతను స్వర్గ సంగీతం విన్నాడు

అతను ఏమీ సమాధానం చెప్పలేదు

యువతి మళ్ళీ ప్రశ్నించింది మునుపటికంటె కొంచెం పెద్దగా, మృదువుగా, స్ఫుటంగా, తియ్యగా,

'టైప్ చెయ్యాలా?'

సెలయేటి తరగల గలగలలు, కోకిల ప్రసన్నగానం మలయ మారుతం మధుర రవళి శ్యాం విన్నాడు

వెంటనే కోలుకున్నాడు

'అవును చేయాలి'

'ఇవ్వండి!'

చేయి చాపింది

లేత చేయి సుకుమారమైన చేయి అతను బంగారు తీగెలు చూశాడు

'ఇవ్వండి'

ఫైలులో కాగితాలు తీస్తున్నాడు

తిన్నగా కోటేరులాగా వున్న అతని ముక్కు ఆమె చూస్తోంది

కాగితాలు ఇచ్చాడు

ఇచ్చినవి పుచ్చుకొని చూస్తోంది

ఆమె పెదాలు – బుల్లి పెదాలు – చూస్తున్నాడు

కైపు చేయటం కోసం, అతని సర్టిఫికెట్లు ఆమె చూస్తోంది

ఒకటి

ఇంటర్ యూనివర్సిటీ పరుగు పందెం ఐదువేల మీటర్లు మొదటి ప్రైజు

అతను కాళ్ళవైపు చూసింది

కాళ్లు వెనక్కు లాక్కున్నాడు

సర్టిఫికెట్లు చూస్తోంది

రెండు

ఎన్ సీ సీ లో సీ సర్టిఫికెట్టు అతని ఛాతీవైపు చూసింది

బటన్లు పెట్టుకున్నాడు

మూడు

హిందీలో శిరోమణి సర్టిఫికెట్టు

అతని ముఖంలోకి చూసింది

ఆమె కళ్ళల్లోకి చూశాడు

ఆమె అరచేతి రేఖలు గోటితో నెమ్మదిగా గీసుకుంది

అతను నిర్లిప్తంగా గోళ్ళు గిల్లుకున్నాడు

నాలుగు,

సోషల్ సర్వీసు సర్టిఫికెట్టు

ఐదు

బి ఏ ఆనర్సు ప్రొవిజనల్ సర్టిఫికెట్టు

దానివైపు చాలాసేపు చూస్తూ కూర్చుంది యువతి.

ఆమె

మరో ఉద్యోగానికి అప్లికేషను పెట్టించుకు ప్రస్తుతం ఉద్యోగం చేయించుకుంటున్న అధికారి పర్మిషన్

ఏడు

ప్రవర్తన బ్రహ్మాండమయిందని సర్టిఫికేటు మెంబరు టెస్టిమోనియల్

ఎనిమిది

తెలివితేటల్ని గూర్చి ప్రొఫెసర్ రికమండేషన్

ఎనిమిది సర్టిఫికెట్లూ కుదురుగా [illegible]గా ఒక్కచోట పెట్టింది

శ్యాం ఎదురుగా వున్నాడు టేబుల్‌కు ఆనుకొని ఒక్క కాలుమీద సగం కూర్చుని వున్నాడు

ఎత్తుగా వున్నాడు ఠీవిగా కనిపించాడు లావూ కాదు సన్నమూ కాదు పొట్టి కాదు అనుకుంటే పొడుగు అనవచ్చు చిన్నవయస్సు ముచ్చటైన ముఖం

కాటుక నల్లదనంలో మెరిసిన ఆమె కనురెప్పల కొసల వంపుల సౌందర్యం దర్శిస్తున్నాడు

ఆమె చూపులు క్రిందికి మరిలాయి

టో జిగేలుమని మెరుస్తున్న పుల్‌బూటు

తల కొంచెం పైకి లేచింది

ఖరీదైన పాంటూ, ఇన్‌షర్టు చక్కని బెల్టు నెక్‌టై

చూపులు ముఖందాకా పోలేదు

'మీ పేరు

శ్యాం సంకోచంగా అడిగాడు

ఆమె సమాధానం నెమ్మదిగా స్ఫుటంగా చెప్పింది

'శ్యామల'

శ్యాం ఏమిటో రెండుసార్లు ఉచ్చరించాడు

ప్రశ్నించాడు

'ఎంతవుతుంది

జవాబు చెప్పింది

'ఎనిమిది అణాలు'

శ్యాం ఆశ్చర్యం ప్రకటించకుండా వుండలేక పోయాడు

'ఎనిమిది అణాలేనా ?'

ఆమె తల యెత్తింది చూశాడు రెండు కనురెప్పలు టపీమని ఒకేసారి క్రిందకు దించింది తల దించుకుంది

అవి అతనికి జవాబు

టైపు చెయటానికి ఉపక్రమించింది

శ్యాం వుండబట్టలేక అన్నాడు

ఒక్కొక్కదానికి రెండేసి కాపీలు'

'నాలుగు కాపీలు తీస్తున్నాను'

శ్యామల జవాబు చెప్పింది

అయత్నపూర్వకంగా శ్యాం, శ్యామ మెడవైపు చూశాడు

ఒక్క రాళ్ళ నెక్లెస్ మాత్రమే వుంది

'టైప్ చేస్తూ తల ఎత్తింది

'శ్యాం మీ పేరేనా ?

'అవును'

'ఇప్పుడివి ఎందుకు?'

'ఒక అప్లికేషనుకు జత చెయ్యాలి

శ్యామల టైప్ చేస్తోంది ఆ పనిలో నిమగ్నురాలయి పోయింది. అతను హుషారుగా వున్నాడు

ఆమె సర్టిఫికెట్లు టైప్ చేసింది ఏదో ది మిషన్‌లో కూర్చుంటూ తలెత్తి చూచింది

అతను ఆమె వైపు చూస్తున్నాడు ముఖంలోకి కాదు

ఆమె పైట ముచ్చటగా వ్రేలాడుతుంది

'మీ ఆరోగ్యం మంచిగా వుండాలి లేకపోతే శ్వాస అంత సమంగా వుంటానికి వీలు లేదు

అన్నాడు నాలుక కరచుకున్నాడు

టైపుచేస్తూ శ్యాం వైపు చూచింది

శ్యాం కిలుక్కున నవ్వాడు

అతను చూడకుండా ముఖం మిషన్ వైపు తిప్పుకొని సన్నగా మల్లెమొగ్గలు విచ్చుకున్నట్లు పూలు రాల్లాడు కున్నట్లు చిగుళ్ళు కదిలాడినట్లు నవ్వింది

ఏదో ది టైపుచేయుట మయిపోయింది

'చూడండి

ఇచ్చింది శ్యామల

కాగితం పట్టుకున్నాడు

చేయి పట్టుకున్నాడనుకొంది వదిలించుకునే ప్రయత్నంచేసి విరమించుకుంది చేతిలో ఏటి ప్రవాహం ఉరవడి, విద్యుత్తు భాషా వినిపించాయి

శ్యాం కాగితం వదల్లేదు

"ఏమిటీ ఇన్ని తప్పులా?" నవ్వాడు

తప్పాలు లేని కౌగితం వైపు చూచి ముఖం మరో ప్రక్కకు త్రిప్పుకొని ప్రపంచంలోని గాలినంతట్నీ గుండెల్లోకి పీలుచుకుంది

"లైపు చేయాలి" ముఖంలోకి చూచింది చేయి వదల మని బ్రతిమాలటమది

నవ్వి వూరుకున్నాడు

"వదలండీ!" అంది

వాడు కౌగిటం వదల్లేదు ముఖంలోకి చూశాడు బలముం చూసుకో అన్నట్లు వుందా చూపు

చేయి బలంగా లాక్కుంది వ్యర్థ ప్రయత్న

శ్యాం ముఖంలో వేయి చంద్రుల వెన్నెల వెల్లుల నెల్లువ పొంగింది

కౌగిటం వదిలాడు

చివరి సర్టిఫికెట్లు లైపు చేస్తోంది

మధ్యలో ఆగిపోయింది

"నిన్న పూల కొట్టుదగ్గర, నేను మల్లెలు కొంటున్నప్పుడు, గులాబీ పువ్వు కొన్నది మీరేకదూ"

"అవును"

"ఎందుకు?"

"వూరికినే" నోరు తెరిచి ముయ్యటం మరచిపోయాడు.

ఆమె నవ్వింది

టేబిల్ ముందు కుర్చీ

కుర్చీలో యువతి

టేబిల్ మీద మిషన్

టైపు మిషను అక్షరాలమీద అంతకంటే సుకుమా
రమూ, సున్నితమూ, అయిన చిన్న వ్రేళ్ళు

టేబిల్ మీద సగం కూర్చున్న అబ్బాయి ప్రక్కగా
వాకిలి

వాకిలిలోంచి సిమ్మెంటు రోడ్డు
రోడ్డుమీద ముసలాడు
అక్కడొక ముసలాడు
గదిలో
టేబిల్ క్రింద
రెండు కాళ్ళు
ఒకటి చెప్పుకాలు
మరొకటి బూటుకాలు

చిన్నది, కొద్దిది చెప్పుకాలు పెద్దది గట్టిది బూటు
కాలు ఒకదానిమీద మరొకటి సంఘర్షణ

అతన్ని చూచింది ఆమె నవ్వింది

సిమ్మెంటు రోడ్డుమీది లోకంలోంచి ముసలాడు
వచ్చాడు

రెండు కాళ్ళూ వేరయ్యాయి
నాలుగు కళ్ళూ అతనిమీద కేంద్రీకృతమయ్యాయి.
ముసలాడు అర్థించాడు
'అమ్మా, అర్జీ టైపు చేయాలి"
శ్యామల చెప్పింది
"పని తొందరగా వుంది బాబూ"
ముసలాడు వెళ్ళిపోయాడు

'ఏమిటీ పనితోందని'

ప్రశ్నించాడు

శ్యామల కళ్ళు నవ్వాయి

చుట్టూ చూచి ఆలోచించి, శ్యామల ప్రశ్నించింది

'మీకు పెళ్ళికా లేదుకదూ'

శ్యాం నవ్వాడు ఆనవ్వులో వెన్నెల వాగులునాగాయి ఆ ప్రవాహంలో ఆమె మునిగిపోయి ఉక్కిబిక్కిలోంది

అతనుపెదాలు కదిపాడు పెదాలకదలిక శబ్దాలు కలుగ జేస్తుంది ఆ శబ్దాలు పద స్వరూపం పొందుతో వున్నాయి

ఆతృతగా, ఆరాటంగా వికసించిన ముఖంతో ఆశగా శ్యామల చూస్తోంది గుండె వేగంగా కొట్టుకోంటోంది

ఆమె ప్రశ్నకు అతను సమాధానం చెప్పాడు ఆమె విన్నది

అతని జవాబు 'కాలేదు

టైపుచేయటం టకటకా పూర్తిచేసింది

సర్టిఫికెట్లూ టైపుచేసిన కాగితాలు వేరు వేరుగా ఒద్దిగ్గా పెట్టింది

శ్యాం ఫైల్లో పెట్టుకున్నాడు

శ్యామల టేబల్ డ్రాయరు లాగింది అద్దమూ, దువ్వెనా పౌడరూ బైటికి తీసింది

తల దువ్వుకుంది

శ్యాం చూస్తున్నాడు

శ్యామల సిగ్గుపడింది

"అటు రోడ్డుమీదికి చూడండీ" అంది నవ్వి పైటికి చూస్తున్నాడు

శ్యామల పౌడరు ముఖానికి అద్దుకుంది వాకిట్లోకిపోయి శ్యామల రిక్షాను పిలిచింది

రిక్షావచ్చిఆగింది

శ్యామల గది సర్దింది

గదికి తాళం వేయబోతోంది

అప్పుడు

శ్యాం ఎనిమిది అణాలు ఇవ్వబోయాడు

శ్యామల తీసుకోలేదు తాళంవేసింది

రిక్షా చూస్తోంది

ఆమె ఎక్కి కూర్చుంది

అక్కడ

"నేనుకూడా ఎక్కుతా" అన్నాడు శ్యాం

శ్యామల పటపటాయించింది శాలీ ఇచ్చింది

రిక్షా కదిలింది.

పూల బజారులో

శ్యాం రిక్షా ఆపాడు

పూల కొట్టుదగ్గరకు పోయి గులాబీపువ్వు కొనితీసుకు వచ్చి శ్యామలకు ఇచ్చాడు శ్యామల సిగలో తురుముకుంది

రిక్షా కదిలింది

"ఎక్కడికి?" శ్యామల అడిగింది

"ఎక్కడికి?" శ్యాం ప్రశ్నించాడు

"సినిమాహాలుకా?" రిక్షా ప్రశ్నించింది

'ఆఁ!" అన్నాడు ఆనందంతో యువకుడు

"ఆఁ?" అంది భయంగా యువతి రిక్షా పోతూవుంది.

శ్యాం జేబులోంచి వ్రాసివున్న తెల్లకాగితం తీశాడు

దానిమీద "అప్లికేషన్" అని వుంది

శ్యాం ఫైలు తీశాడు ప్రెస్ కాపీల్లో ఒక్కొక్కటి తీశాడు మొత్తం ఎనిమిది ఆ ఎనిమిదీ అప్లికేషన్‌కు జత చేశాడు

ఆ అప్లికేషన్ ప్రారంభం 'శ్యామలకు " అని వుంది

ఇంకా అందులో కొన్ని మాటలు కనిపించాయి

బ్యూటీ

సెన్ సేషన్

మార్క్సు

లవ్

మే రేప్

అప్లికేషన్ క్రింది శ్యాం సంతకం వుంది

"ధన్యురాల్ని" అని అప్లికేషన్ మీద శ్యామల శ్యాం కలంతో వ్రాసింది

రిక్షా సినిమా హాలు దగ్గర ఆగింది

రిక్షావాడికి పదు అణాలు శ్యాం ఇచ్చాడు

హాలు ఎదురు చూస్తూ వుంది

ఇద్దరూ నవ్వుతున్నారు

ముందుగా నడుస్తూవున్న శ్యాం కొంచెం వెనక్కి తిరిగి నవ్వాడు

శ్యామల పాలకడలి కెరటాల కంటే ఉత్సాహంగా సన్నజాజులూ మల్లెమొగ్గలూ దానిమ్మ గింజలుకంటే చక్కని పలువరస కనబడేలాగా పున్నమి వెన్నెల వెల్లువాకల కంటే ఉన్నతంగా వేనగవుల తేనియ వానలు కురిపించింది